REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

14-10-66 శుక్రవారం

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 41



వేమారెడ్డి వెంకురెడ్డి



వెన్నెలకంటి రాఘవయ్య

అభ్యర్థిత్వాలు ఖాయమైనవి. విజయమూ నిశ్చయమైనట్లే!

# 70మంది అభ్యర్థుల నిర్ణయంలోనే పేచీ!




రాష్ట్రకాంగ్రెస్‌కు దరఖాస్తుల రుసుం రూపేణా 15 లక్షలు వచ్చిందని వార్త.

## శాసనసభలో ఆధిపత్యాన్ని - నాయకత్వాన్ని ఇచ్చేది ఇవే!

( మా హైదరాబాదు విలేఖరి )

ఎప్పటివలెనే ఈసారికూడా కాంగ్రెస్ టికెట్టుకోసం ఎగబడడం, ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్నవారు, ఒకప్పుడు ఉండి తప్పుకున్నవారు లేక తప్పుకోవలసివచ్చినవారు, ముందు రాజకీయాల్లో ప్రవేశించదలచినవారు, అందరూ ఎంతో ఆసక్తి, ఉత్సాహం చూపుతారనుకోవడం సహజం. పైగా పొరుగురాష్ట్రమైన మహారాష్ట్రలో ప్రతిస్థానానికి అరుగురుచొప్పున నగటున దరఖాస్తులు పెట్టుకున్నపుడు మన రాష్ట్రంలో పరిస్థితి వేరొకరకంగా ఉంటుందని తలచలేము. క్రితం ఎన్నికలముందు మన రాష్ట్రంలో కూడా దాదాపువన్నెండు వందలకుపైగా (300 ల స్థానాలకు) వచ్చాయి. దరఖాస్తులుతీసుకొంటున్నాము అని ప్రకటించినవాటినుంచే రావారంభించాయి. దరఖాస్తులు స్వీకరించడానికి చివరి రోజుదాకా ప్రదేశ్ కార్యాలయ స్థానమైన గాంధీభవనంలో ఎంతో హడావిడి కనిపించింది.

ఈసారిమాత్రం పరిస్థితి వేరొకరకంగా ఉంది. ఐదుసంవత్సరాల క్రితం నాటికీ నేటికీ కాంగ్రెస్ సంస్థలో వచ్చినమార్పును కూడా ఈస్థితి చాటుతున్నది.

దరఖాస్తులు తీసుకొనడానికి అక్టోబరు 10 చివరితేదీ అన్నారు. రెండుమూడు వారాలు గడువుఇచ్చి పైవిధంగా ప్రకటించారు. కాని అక్టోబరు 9నాటికి 90 కంటే తక్కువ దరఖాస్తులువచ్చాయి. మరునాడు మందిరోజు అన్నారుకనుక ఆరోజైనా దరఖాస్తుదార్లువచ్చి పడకపోతారా అనుకున్నాము. వచ్చిపడ్డారుకూడా. మైసూరు కేఫ్, బృందావన్, ద్వారకలలో గదులన్నీ నిండిపోయాయి. శాసనసభ్యుల హాస్టల్లో హఠాత్తుగా చలనం ప్రారంభమైంది. అప్పటివరకు ఖాళీగా పడివున్న గదుల తాళాలు తెరిచారు. (పీరి హఠాత్ ఆగమనం కారణంగా రాష్ట్రంలో కొత్తరకం పరి విత్తనాల ఉపయోగాన్ని పరిశీలించేటందుకు భారత ప్రభుత్వం, దేశ వివిధ భాగాలనుంచి ఆహ్వానించిన ప్రతినిధి బృందం...

—కొరవ 6 వ పేజీలో

## నెల్లూరుజిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థిత్వాలకు దరఖాస్తులు

నెల్లూరుజిల్లాలోని రెండు పార్లమెంటు సీట్లకు, 16 శాసనసభస్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థిత్వాలకై దరఖాస్తులు వేసినవారి వివరం దిగువ ఇస్తున్నాము. పార్లమెంటు జనరల్ సీటుకు ఇద్దరు; రిజర్వుడు సీటుకు ఐదుమంది; 16 శాసనసభ స్థానాలకు 50 మంది దరఖాస్తులువేశారు. వీనిని ఆఫీసుమండలికి అధికారపూర్వకమైన అధికారముగా ఇచ్చారు.

### పార్లమెంటు

కావలి (జనరల్): బెజవాడ గోపాలరెడ్డి, గ్రిద్దలూరు మందరరామయ్య.

నెల్లూరు (రిజర్వుడు): బి. అంజనప్ప, ఎం. నానాదాస్, ఆర్. దేవదానం, కోరబత్తిన చిన్నయ్య, డి. కామాక్షయ్య.

### శాసనసభ

**దర్శి**

దిరిశాల వెంకటరమణారెడ్డి
రావిపాటి మహానంద
గోరంట్ల శ్రీరాములు
వెంకటగిరి కుమారరాజా

**పొదిలి**

కాటూరు నారాయణస్వామి
గాయం కృష్ణారెడ్డి
వెంకటగిరి కుమారరాజా

**కనిగిరి**

పులి వెంకటరెడ్డి
షేక్ మౌలాసాహెబు

**కందుకూరు**

ఎన్. చెంచురామానాయుడు
దివి పిచ్చయ్యచౌదరి

**కొండపి**

దాగంటి రోశయ్యనాయుడు
దివి పిచ్చయ్యచౌదరి

**కావలి**

వంటేరు వరదారెడ్డి
తిప్పారెడ్డి యల్లమందారెడ్డి
కూనం నరసారెడ్డి
గొట్టిపాటి కొండపనాయుడు
డాక్టరు తోట జయరాం
తల్లపనేని పెరుమాళ్లనాయుడు
గొట్టిపాటి సుబ్బులునాయుడు

—కొరవ 6 వ పేజీలో

## పూర్ణ బిస్కెట్ ఫ్యాక్టరీ - నెల్లూరు

### బహుమానములు

విక్రయమునకుగాను మార్కెట్టులో రిలీజు చేయనున్న బిస్కెట్లకు (ప్యాకెట్లకుగాను) ఆకర్షణీయమైన కొన్ని పేర్లు కోరబడినవి.

(1) పేర్లను ఇంగ్లీషు - తెలుగు - హిందీ భాషలలోని పదములలో తెలుపవలయును.
(2) తెల్లనికాగితముపై ఒక ప్రక్కన విడి అక్షరములతో వ్రాయవలయును.
(3) మీరు పంపే పేర్లు అంగీకరించబడి, రిజిస్ట్రేషనుకు అభ్యంతరము కాని పక్షమున, యీ దిగువ తెలిపినరీతిన బహుమానము లొసగబడును.
(4) ఒక్కొక్క పేరునకు రూ. 116/- లు నగదు బహూకరించబడును.
(5) మాకు ఇష్టముకాని పేర్లను మీరు వాపసు కోరే యెడల మీ ఖర్చులతో వాపసు చేయబడును.
(6) పేర్లను సెలెక్టు చేయుటలోగాని - తొలగించుటలోగాని జరగబడే నిర్ణయమునకు కంపెనీ జవాబుదారీని ప్రశ్నించే హక్కులేదు. వాటిని గురించి, ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.
(7) పై షరతులకు ఇష్టపడినవారు యీ సదవకాశమును వినియోగించుకొని యీ నెల 31-వ తేదీలోగా పై పేర్కొనిన భాషలలో మీ కిష్టమయిన భాషలోని యింపైన పేర్లను వ్రాసి పంపగోరుచున్నాము. ఆ పైన పంపబడిన వారివి అంగీకరించబడవు.
(8) ఈ దిగువ అడ్రసునకు నేరులోగాని - పోస్టులోగాని తెలుపవచ్చును.
(9) ఇంతవరకు పేర్లు పంపినవారందరికి మా ధన్యవాదములు తెలియచేయుచున్నాము.

[illegible]

Phone : 294
Subedarpet,
NELLORE.

*

ఇట్లు, పి. [illegible]
పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ,
సుబేదారుపేట - నెల్లూరు.

# సెలక్షన్లు కాలేదు- అప్పుడే తిరుగుబాటు సన్నాహాలు

నెల్లూరు ఎలక్షన్ ముచ్చట్లు

## ఉండేవారు చాలక మళ్లీ మంత్రి బలరామరెడ్డిగారొక రెందుకు?

కాంగ్రెస్ అభ్యర్థిత్వాలకు దరఖాస్తులువేయడం పూర్తిఅయ్యా కాకుండా వుంది. సెలక్షన్ తతంగం ఇంకా ప్రారంభమే కాలేదు. జిల్లా కాంగ్రెస సంఘాలు తమ అభిప్రాయాలు తెలపాల; ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ పరిశీలించి, చర్చించి, తన సిఫారసులను ఢిల్లీకిపంపాల: కేంద్ర ఎన్నికల సంఘం వాటిని అమోదించాల; అవసరమైతే మార్పులుచేయాల; ఆపిమ్మట నికరంగా అభ్యర్థి ఎవరైంది తేలాల. ప్రాథమికమైన ఇంత తతంగంవుంటే; నెల్లూరుజిల్లాలో అప్పుడే తిరుగుబాటు అభ్యర్థుల సన్నాహం జరుగుతున్నదా అనిపిస్తుంది.

మంత్రి చెంచురామానాయుడుగారి నియోజకవర్గంలో ఈప్రయత్నం అప్పుడే ప్రారంభమైనట్లు విశ్వాసనీయంగా తెలుస్తున్నది. ఈ తిరుగుబాటు కృషి ఒకవర్గానికే పరిమితమైవుందని భావించడం పొరపాటు. ఇందులో ఇరు వర్గాలు ఒకరికొకరు తీసిపోకపోవచ్చు

చెంచురామానాయుడుగారి నియోజక వర్గంమీద వారి వ్యతిరేకులదృష్టి చాలకాలం నుండి వుంటున్నది. జిల్లాలో కాంగ్రెస్ విప్లవానికి, వారు కారకులు కాకపోయినా; వారి నాయకత్వము, వారి మంత్రిత్వము దానికి ఆలంబనాలయ్యాయి. విప్లవవర్గంలో అందరూ నాయకులైనా, ఆ నాయకు



మాజిల్లాలో మీజోక్యమా?

లందరూ శ్రీ నాయుడుగారిని నాయకుడుగా పరిగణించి వ్యవహరిస్తున్నారు. నాయుడుగారు లేకపోయినా, నాయుడుగారి మంత్రిత్వం లేకపోయినా విప్లవ వర్గానికి బలంలేదు, నేటి స్థాయిలేదు. అందువల్ల పి. సి. వర్గం దృష్టిలో (మా వూహ ప్రకారం)జిల్లాలో తమ ప్రాభవక్షీణానికి నాయుడుగారి నాయకత్వమే కారణం, వ్యక్తిగతంగా కోపంవుంటే నాయుడుగారి మీదకంటే కొంత ఎక్కువగా ఎజా. సి. జి. సి. లమీద వుండవచ్చుననుకోండి! నాయకత్వాన్ని దెబ్బదీస్తే వర్గాన్ని విచ్ఛిన్నం చేయవచ్చుననుకున్నారో ఏమో; చెంచురామానాయుడుగారి నియోజకవర్గం మీద కేంద్రీకరణ ఎక్కువగా కనబడుతుంది.

ఆనాడు స్వతంత్రపార్టీయుడైన శ్రీ దివి కొండయ్యచౌదరిగారు శాసనమండలికి ఎన్నికకావడంలో పి. సి. వర్గీయుల సహాయ సహకారాలుండినవి. ఇందులో

—కొరవ 7 వ పేజీలో




- కనుమూరుకు టెలిగ్రాఫ్ ఆఫీసు
- కావలి వర్తకసంఘం భీష్మ ప్రతిజ్ఞ
- చినచెరుకూరు టీచరుకు శిక్ష
- పంటపాళెం అధ్యక్షుని రాజీనామా
- సూళ్లూరుపేట హైస్కూలు వురుపు

### కనుమూరు టెలిగ్రాఫ్

నెల్లూరుతాలూకా కనుమూరులో నెలకొల్పబడిన టెలిగ్రాఫ్ఆఫీసును ఎస్. డి. ఓ. టి. శ్రీ జయరామరావుగారు 10 తేదీ ప్రారంభోత్సవం జరిపారు. కనుమూరు ఒక పెద్ద యాత్రాస్థలం. కనుమూరు మస్తానయ్య అంటె ప్రసిద్ధి. ముస్లిములకేకాదు, హిందువులకుకూడా మస్తానయ్య అంటే భక్తిశ్రద్ధలున్నాయి. మస్తానయ్య, మస్తానమ్మ అని పేరుపెట్టుకున్న హిందువులు నెల్లూరుప్రాంతంలో కొల్లలుగావుంటారు. రోగపీడితులు, సంతానవాంఛితులు, ఎన్నో రకాలమంది ఎన్నోకోర్కెలతో నిత్యం కను

—కొరవ 11వ పేజీలో

ఫోను నెం. 417
(With Extn.)
P. B. No. 55
*
గ్రామ్స్: EXCELLENCY

**M/s. డి. రామచంద్రరావు,**
10/129, సంతపేట,
నెల్లూరు.

*

సిమెంటు కావల్సినవారు మాతో సంప్రదించండి!

*

మీ ఆఫీసు, ఫ్యాక్టరీ, భవనములు, ఇండ్ల నిర్మాణ వసతులకు
నాణ్యము, మన్నికలో శ్రేష్టము అయిన
ది ఆంధ్రా సిమెంటు కంపెనీవారి

**"దుర్గాబ్రాండ్" సిమెంటునే**

ఎల్లప్పుడూ ఉపయోగించి సత్ఫలితాలను పొందండి
మీకు ఎంత సిమెంటు కావల్సియున్ననూ మావద్ద రిజిస్టరు
చేయించుకొని కంట్రోలు ధరకే ఎల్లప్పుడూ పొందండి

*

**USE ALWAYS "DURGA BRAND" CEMENT
FOR BEST RESULTS**

